## సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి



హుస్నాబాద్‌టౌన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లకు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 28: హుస్నాబాద్ పట్టణాన్ని కోట్లాదిరూపాయలతో అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీమెజార్టీతో గెలిపించాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. పట్టణంలోని ఒకటో వార్డులో బీఆర్‌ఎస్ అభ్యర్థికి మద్దతుగా శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న మాట్లాడుతూ పార్టీలకతీతంగా పనిచేసే మచ్చలేని మహానాయకుడు సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని అన్నారు. సాయంకోరి వచ్చేవారికి సహాయం అందించే మంచి మనిషి మన సతీశ్‌కుమార్ అని ఆమె వివరించారు. పేదలసంక్షేమంకోసం నిరంతరం పనిచేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన తరుణమిదేనని చైర్‌పర్సన్ ఆకుల రజివెంకన్న అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమానంగా చేపడుతున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మూడోమారు గెలిపించాలని ఆమె కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు బండి పుష్ప, మాజీఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్లు కొంకట నళినిదేవి, వాల సుప్రజ, మిర్యాల రమేశ్, బొజ్జ హరీశ్, కోఆప్షన్ సభ్యులు అయూబ్, శంకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ముప్పిడి రాజిరెడ్డి, గాదపాక రవీందర్, కొంకట రవీందర్, కూతాటి విజయభాస్కర్, లక్ష్మణ్‌నాయక్, వాల నవీన్‌రావు, పూదరి రవీందర్, బొల్లి శ్రీనివాస్, బొల్లం నవీన్, కాథాసు థామస్, గంధం చిరంజీవి, లాజరస్, అనంద్, దొంతరబోయిన శ్రీనివాస్‌తోపాటు పలువురు ఉన్నారు.

### 'సతీశ్‌కుమార్‌కే ప్రజాదరణ'

సైదాపూర్, అక్టోబర్ 28: రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌నే ప్రజలు ఆదరించి, గెలిపిస్తారని సింగిల్‌విండో చైర్మన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత రెండు సార్లు ఎమ్మెల్యేగా నిరంతరం ప్రజలకోసం పాటుపడ్డ నాయకుడు సతీశ్‌కుమార్ అని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి నిధులు కేటాయించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆయననే తిరిగి గెలిపిస్తారని పేర్కొన్నారు.

### నేడు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

చిగురుమామిడి, అక్టోబర్ 28: బీఆర్‌ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్ కుమార్ ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో మొదటిసారిగా చేపడుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా రేకొండ, బొమ్మనపల్లి, సుందరగిరి, ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో పర్యటించి ప్రజలను కలుస్తారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారానికి ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

### కోహెడలో పోలీసులు ముమ్మర తనిఖీలు

కోహెడ అక్టోబర్ 28ః కోహెడ మండల కేంద్రంలోని నలుమూలల క్రాసింగ్‌లవద్ద శనివారం కేంద్ర పోలీస్ బలగాలు, స్థానిక పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేశారు. వచ్చి పోయే వాహనాలకు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సీఐ ఎర్రోల్ల కిరణ్ మాట్లడుతూ సరియైన దృవ ప్రతాలు లేకుండా ఎక్కువ డబ్బు, నగదు, ఖరీదైన వస్తువులను వాహనాలలో తీసుకువెల్లవద్దన్నారు. మత్తు పధార్థలను తరలించవద్దన్నారు. పోలీసుల తనిఖీలతో ఉదయం వివిధ పనులపై హడావిడిగా వెల్తున్న ప్రజలకు కొద్దిగా ఇబ్బంది కలిగింది. ఈకార్యక్రమాలలో కోహెడ, చిగురుమామిడి, అక్కన్నపేట ఎస్ఐలు తిరుపతి, మహేశ్, శ్రీనివాస్, వివేక్‌లతో పాటు 100మంది పోలీసులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి

సైదాపూర్, అక్టోబర్ 28: మండలంలోని సోమారం ఆదర్శ పాఠశాల విద్యార్థి రాజేశ్ అండర్-19 నెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడలు నగునూర్‌లో జరుగగా నెట్‌బాల్ పోటీల్లో రాజేశ్ పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా రాజేశ్‌ను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫర్హానా, పీడీ ఉయ్యాల విష్ణువర్ధన్ అభినందించారు.

# బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోపై ఇంటింటా ప్రచారం చేయాలి

- ఎంపీపీ కొత్త వినీతా శ్రీనివాస్ రెడ్డి, బీఆర్‌ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అందె సుజాత



సుందరగిరిలో మాట్లాడుతున్న ఎంపీపీ, బీఆర్‌ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు అందె సుజాత

చిగురుమామిడి, అక్టోబర్ 28: బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోపై ఇంటింటా ప్రచారం చేయాలని ఎంపీపీ కొత్త వినీతా శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మహిళా మండలాధ్యక్షురాలు అందె సుజాత, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ రామోజు రజిత బీఆర్‌ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం హుస్నాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని సుందరగిరి, ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో మహిళా కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరుగని అభివృద్ధిని బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలోనే చేసి చూపిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి సతీశ్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. సమావేశంలో సర్పంచులు చెప్యాల మమత, పెద్దపల్లి భవాని, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, సుందరగిరి ఆలయ కమిటీ డైరెక్టర్ బొల్లం వెంకటలక్ష్మి, బీఆర్‌ఎస్ మహిళా మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అరుణ, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, బీఆర్‌ఎస్ మాజీ మండలాధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, సుందరగిరి ఆలయ చైర్మన్ గందె సంపత్, గ్రామాధ్యక్షుడు కొమ్ము కొమురయ్య పాల్గొన్నారు.

# నయవంచన కాంగ్రెస్ తడిగుడ్డతో గొంతు కోసింది..

- హుస్నాబాద్ ఆత్మగౌరవం వదిలేద్దామా..?
- ఇక్కడి స్థానికులు అసమర్థులా..
- కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

భీమదేవరపల్లి, అక్టోబర్ 28: కాంగ్రెస్ పార్టీ పదే పదే అవే నమ్మించే మాటలు..నియోజకవర్గంలో తిరుగమంటరు..నీ వెనుక మేమున్నమని భరోసా ఇస్తరు..పల్లెపల్లెన పాదయాత్ర చేసిన తరువాత మరొకరికి పట్టం కట్టుతరు..తడిగుడ్డతో గొంతుకోసింది కాంగ్రెస్‌పార్టీ అంటూ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి కార్యకర్తల ఎదుట తీవ్ర ఆవేదన చెందారు. శనివారం మండలంలోని ముల్కనూరులో అతని నివాసంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. హుజురాబాద్ బై ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ తరఫున టిక్కెట్ ఇస్తమన్నరు..కేతిరి సుదర్శన్‌రెడ్డి ఉన్నారని వద్దన్నా..నియోజకవర్గ విభజన అనంతరం హుస్నాబాద్ నుంచి టిక్కెట్ ఇస్తమన్నరు..బొమ్మ వెంకన్న అంగీకరిస్తే సరే అని చెప్పిన..అధిష్టానం టిక్కెట్ ఇస్తే గెలిచి వచ్చి నియోజకవర్గ ప్రజల సమస్యల కోసం నిరంతరం పాటుపడిన..2018లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇస్తాము అని చెప్పింది. గ్రామగ్రామాన పార్టీని బలోపేతం చేసిన..సీపీఐకి పొత్తులో హుస్నాబాద్ పోతుంది అంటే ప్రచారం మానుకుంటాను అని వారికి చెప్పిన..లేదు లేదు స్నేహపూర్వక పోటీ అని చెప్పిండ్రు..ఈ రోజు సాయంత్రం కల్లా బీ ఫామ్ అప్పజెప్పాలే..హైదరాబాద్‌లో నేనే కాదు నాయిని రాజేందర్‌రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఇద్దరు, హైదరాబాద్‌లో ఒక్కరు ఇలా చాలామందిమే ఉన్నం..నామినేషన్ వేసేందుకు సిద్ధం కమ్మన్నరు..తీరా గాంధీభవన్‌కు వెళ్ళేసరికి కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు ఫోన్‌లు స్విచ్ ఆఫ్ పెట్టుకున్నరు..ఎట్లనో ఒక తీరుగా కౌశిక్‌రెడ్డికి మాత్రం అప్పుడు బీఫామ్ దక్కింది..నేను ఆ తర్వాత బీఆర్‌ఎస్ పార్టీలో చేరినా..ఏనాడూ బీఆర్‌ఎస్ పార్టీ కార్యక్రమాల్లో నేను పాల్గొనలే..నన్ను ఎమ్మెల్యే చేసిన కాంగ్రెస్ పార్టీని ఏరోజూ విమర్శించలేదు..నా కోసం పనులు వదిలి వచ్చిన వాళ్ళు ఆగం కావద్దనే ఉద్దేశంతో నేను అప్పుడు టీఆర్‌ఎస్‌లో చేరినా.. నేను ఏదో ఆశించి పదవులు కావాలనుకోలేదు..రాజకీయాలు వదిలి ఇప్పుడు నా పనులు నేను చేసుకుంటున్న..మళ్ళీ నన్ను కాంగ్రెస్ పార్టీలోకి రమ్మన్నరు..ఒకసారి జరిగిన అవమానం చాలని చెప్పిన. మూడు సర్వేలు చేసినం నియోజకవర్గంలో నీ పేరే ముందున్నది. గ్రామాల్లోకి వెళ్ళు అని చెప్పిండ్రు..అయినా నేను నమ్మలేదు. చివరకు నన్ను ఢిల్లీకి తీసుకెళ్ళి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిండ్రు..గ్రామగ్రామాన పాదయాత్ర చేసిన. సుమారు 80కి పైగా గ్రామాలు తిరిగి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రచారం చేసినా..హుస్నాబాద్ నియోజకవర్గం టిక్కెట్ కోసం నాతో పాటు పొన్నం ప్రభాకర్ దరఖాస్తు చేసుకున్నడు. అప్పటికీ పలుమార్లు వాళ్ళను అడిగినా..లేదు లేదు నీవు ప్రచారం చేసుకో అని చెప్పిండ్రు..తీరా సమయానికి తడిగుడ్డతో గొంతు కోసిండ్రు.. హుస్నాబాద్ నియోజకవర్గంలో స్థానికులు లేరా..లేక వారు అసమర్థులా..పార్టీని బలోపేతం చేసి వచ్చాక కుర్చీలో స్థానికేతరులు కూర్చుంటారా.. అని మండిపడ్డారు. హుస్నాబాద్ ఆత్మగౌరవం వదిలి వలస నాయకులను తెచ్చుకుందామా అని ప్రశ్నించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అధ్యక్షునిగా కొనసాగుతున్నాను. ఇంట్లో ఉన్న వాన్ని పిలిచి కండువా కప్పి మోసం చేస్తారా అని వేదన చెందారు. చాలామంది నాయకులు, కార్యకర్తలు ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని ప్రవీణ్‌రెడ్డిపై ఒత్తిడి తెచ్చారు. మరోసారి హుస్నాబాద్‌నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడించారు. సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లో చేరికలు



రేగులపల్లికి చెందిన బీజేపీ నాయకులను పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి, అక్టోబర్ 28: మండలంలోని రేగులపల్లి గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తిమ్మాపూర్ పార్టీ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి శనివారం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ఇంటింటికీ తిరుగుతు కారు గుర్తు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్వామి, సంతోష్, రాజు, అంజనేయులు, మొగిలి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.